అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన,పలు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా 29వ వార్డు సంజీవయ్య నగర్‌లో రూ 25. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అలాగే అదే వార్డులో రూ 75 లక్షలు, రూ 31.5 లక్షలతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డుల పనులకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి వార్డును కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా భీమవరం పట్టణాన్ని మెట్రో సిటీగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో తాము చేసిన అభివృద్ధి పనులు కనిపిస్తాయన్నారు. ప్రతి వార్డుకు వెళ్లీ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడంతో పాటు అక్కడ ప్రజాఅభీష్టం మేరకు అభివృద్ధి పనులు చేస్తుమన్నారు. తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ,అభివృద్ధి లక్ష్యంగా పని చేసే ప్రభుత్వమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. ఆయన బాటలో తాను నడుస్తూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన అభివృద్ధి పనులు చిత్తశుద్ధితో చేస్తున్నాన్నారు. భీమవరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణ రూపురేఖలు మారుతున్నాయని అందుకు తగట్టు మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సంజీవయ్య నగర్ కు సంబంధించి ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు,పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్.రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు,జేసిఎస్ కన్వీనర్లు గాదిరాజు తాతారాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్,కొల్లి ప్రసాద్,కందికట్ల ఎడ్వార్డ్, చెన్ను చంటి, కొమటి రాంబాబు,పిప్పల నాని, రేవురిగోగురాజు, నాగిడి బొక్కా గోపి, నందమూరి ఆంజనేయలు, జయలక్ష్మీ,యలకల ధర్మరావు,దాసరి మాణిక్యాలరావు,పూజారి రంగరాజు, బొర్ర వాసు, చింతలపాటి సుబ్బరాజు, కొట్టి కుటుంబరావు, బాలజ్యోతిమూర్తి, కందికట్ల నాగరాజు, తాళ్లపూడి పరమేశ్వరరావు,ఊయ్యూరు వెంకన్న, పోడూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావం పెరిగినప్పుడే సమాజ శాంతి

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరిగినప్పుడే సమాజ శాంతి నెలకొంటుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో శనివారం శ్రీ గరవళ్లమ్మ, ముత్యాలమ్మ, పరాలమ్మ అమ్మవార్ల జాతర మహాత్సవంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో సాంప్రదాయ బద్ధంగా, సమాజంలో భక్తి భావం పెరిగే విధంగా అమ్మవార్ల జాతరను చేస్తున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. అనంతరం అనాకోడేరు గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి అద్వైష్టిక మహోత్సవం, అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెంట ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, జుత్తిగ కనకదుర్గా వర ప్రసాద్, గుద్దటి రామారావు, అల్లూరి రవికుమార్ రాజు, కోళ్ల బాలకృష్ణ, గుద్దటి రవికుమార్, పెనుమాల నరసింహస్వామి, ఎమ్. వెంకటేశ్వర్లు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, నామన మహేష్, యర్రంశెట్టి కృష్ణ, జద్దు రమేష్ కుమార్, ఉండవల్లి గణేష్, బుద్ధాల రామకృష్ణ, గరికిపాటి చిట్టి, గుద్దటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఆధ్యాత్మికతో శాంతి సమాజం

వీరవాసరం: ఆధ్యాత్మిక భావనల ద్వారా సమాజంలో శాంతి ఏర్పడుతుందని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని నర్సన్న చెరువు పాలెం లో నూతనంగా నిర్మించిన శ్రీ పుంతలో ముసలమ్మ వారి ఆలయ ప్రారంభోత్సవం, దూసనపూడి నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్న సమారాధన కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, గొలగాని సత్యనారాయణ, బీశెట్టి లక్ష్మి, తిరుమాని ఏడుకొండలు, నాగరాజు పద్మకళ , పెంటకోటి సైదేశ్వర రావు, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, సవరం సత్యనారాయణ పాల్గొన్నారు.



నర్సన్న చెరువు పాలెంలో హోమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

క్లుప్తంగా

రాయకుదురు గ్రామ కార్యదర్శిగా దుర్గా ప్రసాద్



దుర్గా ప్రసాద్‌ను అభినందిస్తున్న దృశ్యం

వీరవాసరం: రాయకుదురు గ్రామ కార్యదర్శిగా పి.దుర్గాప్రసాద్ నియమించారని ఎంపీడీఓ ఎం.ఉమామహేశ్వరరావు శనివారం విలేకరులకు తెలిపారు. కొణితివాడ గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్న దుర్గాప్రసాద్ సాధారణ బదిలీల్లో భాగంగా రాయకుదురు గ్రామ కార్యదర్శిగా వచ్చారన్నారు. రాయకుదురు గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన పి.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పురోభివృద్ధికి ప్రజాప్రతినిధులతో కలిసి పని చేస్తామని వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ కు గ్రామ సచివాలయం సిబ్బంది, వలంటీర్లు స్వాగతం పలికారు

ముగిసిన అంబేడ్కర్ జయంతి వేడుకలు



భీమవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత ఐక్యవేదిక నాయకులు

సాక్షి, భీమవరం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ముగింపు సందర్భంగా శనివారం భీమవరంలో దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక 11వ వార్డులోని రాజ్‌ట్రస్ట్ కార్యాలయం వద్ద నిర్వహించిన ర్యాలీనుద్దేశించి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో పాలపర్తి జోనా, మరపట్ల మునియ్య, గొల్లా రాజ్‌కుమార్, అద్దంకి డేవిడ్, గెద్దం జార్జ్, పట్టెం శుభాకర్, గూట్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరం



గ్రంథాలయంలో రోప్ స్కిప్పింగ్ పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని వైఎస్సార్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, కథలు చెప్పడం, యోగ పై శిక్షణ వంటివి నిర్వహించడమేగాక విద్యార్థులకు చదరంగం, రోప్ స్కిప్పింగ్ పై పోటీలు నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీలను ఈ నెల 4 నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తామని టెక్నాలజీ కన్వీనర్ మల్లుల శ్రీనివాస్ చెప్పారు. కార్య క్రమంలో గ్రంథాలయ చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి, కలిగొట్ల గోపాల శర్మ, ఎన్. లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

శుద్ధి చేసిన జలాలను సరఫరా చేయాలి



క్లోరినేషన్ విధానాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు

కాళ్ల: చెరువులో నీటిని ఫిల్టర్ చేసి, శుద్ధి చేసిన జలాలను మాత్రమే కుళాయిల ద్వారా సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ టి.శ్రీనివాసరావు అన్నారు. కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలో మంచినీటి చెరువు, ఫిల్టర్ బెడ్స్ ను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా ఉండేవిధంగా ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్స్ శుభ్రపరుచుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కాలువలకు నీటిని విడుదల చేసిన తరుణంలో గ్రామాలకు వచ్చేసరికి మంచినీటి చెరువులు గట్లు శుభ్రపరచుకుని నీరు నింపుకోవడానికి సిద్ధంగా ఉండాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. దీనిపై అన్ని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా తాగునీరు క్లోరినైజేషన్ పై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్ పాల్గొన్నారు.

తాళ్లకోడులో పూర్తవుతున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు



తాళ్లకోడులోని జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్



సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్

ఆకివీడు: జగనన్న కాలనీలో విద్యుత్ కాంతులు త్వరలో విరజిమ్మనున్నాయి. మండలంలోని కుప్పనపూడి శివారు తాళ్లకోడులోని 74 ఎకరాల పేదల కాలనీలో విద్యుత్ సరఫరాకు ప్రత్యేక సబ్ స్టేషన్‌ను రూ. 3.72 కోట్లతో నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి. సుమారు రెండు నెలల వ్యవధిలో విద్యుత్ సబ్ స్టేషన్‌ను వేగంగా నిర్మించారు. కాలనీలో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం వేగంగా జరగడంతో గృహావసరాలకు అవసరమయ్యే నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నిర్మాణపనులు వేగంగా పూర్తి చేస్తున్నారు. కాలనీ వాసులకు లోఓల్టేజ్ సమస్య లేకుండా 33కేవీ/11కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు కృషి చేసి, నిర్మాణ పనులు వేగంగా జరిగేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. సబ్ స్టేషన్‌లో ప్రస్తుతం 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు కాలనీలోని పలు వీధుల్లో సుమారు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల 20, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 20తో మొత్తం 40 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అన్ని వీధుల్లోనూ లైన్ల నిర్మాణం పూర్తయ్యింది. మీటరు, సర్వీసు వైరు, బోర్డు, ఎర్త్‌పైపులను ఉచితంగా ఆయా గృహాలకు అమర్చుతున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని, లోపల వైరింగ్ పూర్తి అయిన గృహాలకు విద్యుత్ కనెక్షన్లు బిగిస్తున్నారు. త్వరలోనే తాళ్లకోడు జగనన్న కాలనీ విద్యుత్ కాంతులతో ప్రకాశించనుంది.

ఉండి తహసీల్దార్ బదిలీ

ఉండి: ఉండి మండల తహసీల్దార్ ఎం.రవీంద్రకుమార్ శనివారం బదిలీ అయ్యారు. ఆయన ఉండి నుంచి నర్సాపురం కేఆర్‌సీసీ(కోనేరు రంగారావు కమిటీ) తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. అయితే ఉండి తహసీల్దార్‌గా ఇంకా ఎవ్వరినీ నియమించలేదని తహసీల్దార్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

నెగ్గిపూడి కాలనీ సమస్యలకు పరిష్కారం

పెనుగొండ: నెగ్గిపూడి లోని కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం తూర్పుపాలెంలో నెగ్గిపూడి కాలనీ మహిళలు మాజీమంత్రి శ్రీరంగనాథరాజును కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కరించాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా కాలనీలో సమస్యలుపరిశీలించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

జగనన్న పాలనతో పేదల జీవితాల్లో వెలుగులు



ఉణుదుర్రులో జగనన్న లేఅవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరి జీవితాల్లో వెలుగులు నింపిందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.శనివారం ఉండి మండలం ఉణుదుర్రు జగనన్న లేఅవుట్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పీవీఎల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మంది నిరుపేదలకు ఇంటిస్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ళు కట్టించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారని అన్నారు. దీంతో ప్రతీ నిరుపేద, మధ్యతరగతి వారి జీవితాల్లో గొప్ప సంతోషంగా ఉందన్నారు. ఎందుంకటే ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్నాయని వారంతా ఇప్పుడు వ్యక్తిగతంగా సొంత ఇల్లు కలిగి ఉన్నారన్నారు. అద్దె ఇళ్లల్లో ఎన్నో కష్టాలు పడిన వారంతా ఇప్పుడు హాయిగా తమ పిల్లాపాపలతో సుఖంగా జీవిస్తున్నారని అన్నారు. లేఅవుట్స్‌లో ఇళ్ల నిర్మాణం కొరకు ముందుగానే మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించడంతో గృహనిర్మాణానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రత్యేక నిధులతో తాగునీటి సౌకర్యం,నిర్మాణానికి కావలసిన మెటీరియల్ తక్కువ ధరకు అందించడం వంటి వసతులు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిన్నంరాజు నాగలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యులు అల్లూరి మాధవి అంజిరాజు, కూనపరాజు వర్మ, జి.సుందర్‌కుమార్, పైలా సత్యనారాయణ, గోపే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి డయేరియాపై అవగాహన



వైద్య సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకోడేరు: గ్రామాల్లో డయేరియా మరణాలు లేకుండా వైద్య సిబ్బంది తగు జాగ్రత్తలు పాటించాలని, అదేవిధంగా ఎండలు ఎక్కువగా కాస్తున్నందున ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలని పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రంగం నాయుడు అన్నారు. పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లకు, వడగలుపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆవశ్యకత గురించి, జింక్ ట్యాబ్లెట్లు ఉపయోగం గురించి, డయేరియా మరణాలు గురించి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించవలసిన విషయాల గురించి అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ రంగం నాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు డాక్టర్ రంగనాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని ఐదు సంవత్సరంలోపు చిన్నారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు 15 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను అందించాలని సూచించారు. గ్రామాల్లోని ప్రజలను ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని దానిపై ప్రత్యేకంగా వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు డాక్టర్ స్వర్ణ నిరంజని, సీహెచ్ఓ సత్యనారాయణ, పీహెచ్ఎస్ కుమారి సూపర్‌వైజర్లు శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగౌరవపరిచే పోస్టులపై ఆగ్రహం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వీరవాసరం: స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను అగౌరవ పరిచే విధంగా పోస్టులు పెట్టడాన్ని భీమవరం ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వర రావు తీవ్రంగా ఖండించారు. భీమవరంలో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసైనికులు అల్లర్లు గొడవలు సృష్టించడానికి ఎప్పుడూ ముందుంటున్నారన్నారు. ఫ్లెక్సీలను కొయ్యడం, భౌతిక దాడులకు పాల్పడ్డం వంటి దుశ్చర్యలకు జనసైనికులు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామన నాగేశ్వరరావు, తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియుడైన మోకా ఏడుకొండలపై జనసేన జిల్లా అధ్యక్షుడు వాగ్వివాదానికి దిగడం పట్ల తీవ్రంగా ఖండించారు. బీసీలను చిన్న చూపు చూసే చినబాబులాంటి వాళ్లు ఎన్నికల్లో మాత్రం ఓట్లు కోసం ముందుంటారని అన్నారు. బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం, గొలగాని సత్యనారాయణ, గెడ్డం భాస్కరరావు, నూకల కనకరావు, ఏఎస్ రాజు, నల్లం రాంబాబు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ వద్ద వీరంగం

భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌పై అగౌరవంగా పోస్టులు పెట్టిన బండారు మణికంఠ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని వీరవాసరం ఎస్సై పి.రమేష్ శనివారం విలేకరులకు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. అయితే ఈ సమయంలో పోలీస్ స్టేషన్ వద్దకు జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు జనసైనికులతో వీరవాసరం పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. స్టేషన్‌లో ఉన్న బండారు మణికంఠను తీసుకువెళ్తామని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఇదే సమయంలో తప్పుడు మెసేజ్‌లు పెట్టిన వ్యక్తిని స్టేషన్ నుంచి ఎలా తీసుకువెళ్తారంటూ వైఎస్సార్ సీపీ నాయకులు వచ్చి పోటీగా నినాదాలు చేశారు దీంతో వీరవాసరం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. భీమవరం డీఎస్పీ త్రినాథ్ బాబు, రూరల్ సీఐ సీహెచ్ నాగ ప్రసాద్, ఇరువర్గాలతో చర్చించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించారు.

మున్సిపల్ అధికారుల తనిఖీలు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో శనివారం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో పలు షాపుల్లో ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగులు సచివాలయ సిబ్బంది బృందాలుగా విడిపోయి దుకాణాల్లో తనిఖీలు చేశారు. షాపు యజమానులకు జరిమానా విధించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలి



వీరవాసరంలో మొక్కలు నాటుతున్న దృశ్యం



కోలమూరులో మొక్కలు నాటుతున్న సర్పంచ్

వీరవాసరం: మిషన్ లైఫ్ పథకంలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు, ఖాళీ ప్రాంతాల్లో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు సూచించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు .ఆయా గ్రామ పంచాయతీలోని సచివాలయాల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు .ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఎం.ఉమామహేశ్వరరావు, గ్రామ కార్యదర్శులు పి.దుర్గాప్రసాద్, కె.శ్రీనివాసరావు, గడ్డం భారతి, నల్లమల్లి వేణుక, బీశెట్టి లక్ష్మి, దాసరి మహాలక్ష్మి పాల్గొన్నారు.

కోలమూరులో మేరీలైఫ్

ఉండి: కాలుష్య కోరల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం అనేది చాలా ప్రాముఖ్యమని కోలమూరు గ్రామ సర్పంచ్ నడింపల్లి సత్యవతి,ఉపసర్పంచ్ నడింపల్లి రామకృష్ణంరాజు అన్నారు. కాలుష్యాన్ని తగ్గించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో నిర్వహిస్తున్న మేరీలైఫ్ కార్యక్రమంలో శనివారం మొక్కలు నాటారు. ఈఓపీఆర్‌డీ కె.కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు.

9న ఇంటర్మీడియట్ విద్యార్థులకు వర్క్‌షాప్

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎల్రక్టానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ఈ నెల 9న వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ కేవీ మురళీ కృష్ణంరాజు చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టర్ కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్ రంగరాజు శనివారం ఆవిష్కరించిన వర్క్‌షాప్ వివరాలను చెప్పారు. నిపుణులైన ఫ్యాకల్టీతో ప్రొఫెషనల్ కెరీర్ గైడెన్స్ అండ్ స్ట్రాటజిక్ ప్లానింగ్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వర్క్‌షాప్‌లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధమైన మార్గాన్ని ఎంచుకుంటే బాగుంటుందనే అంశాలపై కెరీర్ గైడెన్స్‌లో వివరిస్తారన్నారు. వర్క్‌షాప్‌లో పాల్గొనే విద్యార్థులు 96525 08134, 99851 36660కు ఫోన్ చేయాలని సూచించారు.